క్లుప్తంగా

డీఈఈకి పదోన్నతి, బదిలీ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో డీఈఈగా విధులు నిర్వహిస్తున్న మాధవికి ఈఈగా పదోన్నతి లభించింది. దీంతో ఆమెను వరంగల్ కార్పొరేషన్ ఈఈగా బదిలీ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాదిన్నర కాలంగా డీఈఈగా పనిచేసిన ఆమెకుబుధవారంపలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలి

కామేపల్లి: మండలంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ముచ్చర్ల క్రాస్ రోడ్డులో ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో ప్రైవేట్ పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం లేనందున ప్రభుత్వమే పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తే కామేపల్లి, కారేపల్లి, ముచ్చర్ల అనే మూడు గిరిజన మండలాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కర్నాటి అశ్వనికుమార్, కాట్రగడ్డ రమేశ్ పాల్గొన్నారు.

గోశాలలో గ్రాసానికి పలువురి విరాళం

ఖమ్మంఅర్బన్: నగరంలోని గొల్లగూడెంలో గల ఓం శ్రీకృష్ణ గోశాలలోని పశువులకు గ్రాసం అందించేందుకు కనుమ సందర్భంగా పలువురు దాతలు బుధవారం ఆర్థిక సాయం అందింజేశారని గోశాల బాధ్యుడు కేశా హనుమంతురావు తెలిపారు. సత్యనారాయణ జ్ఞాపకార్థం రూ.3,100, యూఎస్‌కు చెందిన అనిల్ సంతోషలు రూ.10 వేలు, తదితరులు అందించినట్లు తెలిపారు.

లిఫ్ట్ పునరుద్ధరణతో రైతుల హర్షం

కూసుమంచి: మండలంలోని నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి సాగునీరు విడుదల చేయటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ఆధారంగా ఈ లిఫ్ట్‌ను నిర్మించగా కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాలకు చెందిన రైతులకు సాగునీరు అందిస్తుంది. ఇటీవల భారీ వరదలు రావడంతో పంప్‌హౌస్ నీట మునిగడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ సామన్లు చోరీ అయ్యాయి. దీంతో రైతులు సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకురాగా మంత్రి ఆదేశాలతో అధికారులు మరమ్మతులు నిర్వహించి లిఫ్ట్‌ను పునరుద్ధరించారు. సంక్రాంతి పండుగ రోజున లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయడంతో.. రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లెక్సీ వివాదంపై కేసు నమోదు

రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండాలో ఫ్లెక్సీ చించిన వివాదంపై 9 మందిపై బుధవారం రఘునాథపాలెం స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ ఉస్మాన్‌షరీఫ్ కథనం ప్రకారం.. రాంక్యాతండాలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు చించారనే దానిపై ఘర్షణ చోటు చేసుకుంది. సంక్రాంతి సందర్భంగా రాంక్యాతండాలో నిర్వహించన కబడ్డీ పోటీలకు కాంగ్రెస్ నాయకుడు తేజావత్ వెంకన్న ఆధ్వర్యాన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు క్రీడా పోటీలను అడ్డుకోవడంతో పాటు ఫ్లెక్సీని చింపారని వెంకన్న ఫిర్యాదు చేయడంతో అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్, లక్ష్మణ్, తారాచంద్, రమేశ్, రాకేశ్, లెనిన్, వీరన్న, సురేశ్, శివలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వరిగడ్డి వామి దగ్ధం

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురంలో దారా నరేష్‌కు చెందిన వరిగడ్డి వామి బుధవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఆయన తన ఇంటి పక్కనే వెయ్యి వరి గడ్డి మోపులతో వామి వేశాడు. ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో స్థానికులు ఆర్పేందుకు ప్రయత్నించినా మోపులు కాలి బూడిదయ్యాయని నరేష్ వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	44		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	58	తోటకూర	3
దొండ	48		20
పొట్లకాయ	50	గోంగూర	4
చిక్కుడు	84		20
గోరుచిక్కుడు	54	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	44		25
క్యాప్సికం	58	-ఖమ్మం వ్యవసాయం	



సంక్రాంతి పండుగ కొత్త కాంతులనిచ్చింది. పాతకు స్వస్తి పలుకుతూ భోగిమంటలతో నూతనత్వాన్ని ఆహ్వానించారు. బుధవారం కనుమ వేళ ఆలయాలు, ఇళ్లలో గోపూజలు చేశారు. మూడు రోజుల పాటు అందమైన ముగ్గులు, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలతో మగువలు మురిసిపోయారు. పిల్లలు, యువత ఆనందంగా పతంగులు ఎగురవేశారు. అన్నదాతలు పండించిన ధాన్యం ఇంటికి చేరుతున్న వేళ.. అల్లుళ్ల రాకకు తోడు హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముగ్గులు, క్రికెట్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్

సంక్రాంతి సందడి..





ఖమ్మంగాంధీచౌక్: శ్రీ శాస్త్రదేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో ఉన్న భక్తులు



కూసుమంచి: నర్సింహులగూడెంలో గంగిరెద్దుకు పూజలు చేస్తున్న మహిళలు



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో గోపూజ



ఖమ్మంగాంధీచౌక్: కనుమ రోజున గోపూజ చేస్తున్న మహిళ



కామేపల్లి: బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న దృశ్యం



కూసుమంచి: పాలేరులో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రేషన్‌కార్డుల జారీ ఈనెల 26 నుంచి చేపడుతున్న నేపథ్యాన ఖమ్మం కార్పొరేషన్‌లో అర్హులను గుర్తించేందుకు షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఖమ్మం కార్పొరేషన్‌లోని సమావేశ మందిరంలో కేఎంసీ అధికారులు, వార్డు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్పొరేషన్‌లో 5 వేల మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోగా వారిలో బిలో పావర్టీ లైన్ కింద ఉన్నారా లేదా అని నగరంలోని 60 డివిజన్లకు సంబంధించిన వార్డు ఆఫీసర్లు పరిశీలించి 18 లోగా అర్హుల జాబితాను రూపొందించాలన్నారు. అలాగే 19 నుంచి 21వ తేదీ వరకు వార్డు సభల ద్వారా అర్హుల జాబితాను ప్రకటించి అక్కడ ఆమోదం తీసుకోవాలని ఆదేశించారు. సర్వే జాప్యం జరిగితే ఒక్కరోజు అదనంగా గడువు ఇవ్వబడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా, ఆర్‌ఓ జి.శ్రీనివాసరావు, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, డీఈలు, మెప్మా సిబ్బంది, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

పకడ్బందీగా లబ్ధిదారుల ఎంపిక



నేలకొండపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

తిరుమలాయపాలెం/నేలకొండపల్లి: ప్రభుత్వం ఈనెల 26న అమలు చేసే నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తిరుమలాయపాలెం మండల ప్రత్యేకాధికారి, డీఏఓ డి.పుల్లయ్య, నేలకొండపల్లి ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. ఈమేరకు బుధవారం తిరుమలాయపాలెంలోని రైతువేదికలో డీఏఓ, నేలకొండపల్లి రైతువేదికలో ఎండీఏలు వివిధ శాఖల అధికారులతో సమావేశమై మాట్లాడారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీకి ఈనెల 16 నుంచి 19 వరకు క్షేత్రస్థాయిలో సర్వే చేసి, 24లోగా గ్రామసభలు ద్వారా లబ్ధిదారుల జాబితాలు అందజేయాలని సూచించారు. ఇందులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తిరుమలాయపాలెం సదస్సులో ఎంపీడీఓ ఎస్.కే.సిలార్ సాహెబ్, తహసీల్దార్ పీ.వీ.రామకృష్ణ, ఎంపీఓ పి.సూర్యనారాయణ, ఏఓ సీతారాంరెడ్డితో పాటు కె.నర్సింహారావు, వీరయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొనగా.. నేలకొండపల్లి సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహసీల్దార్ మాణిక్‌రావు, ఎంఈఓ చలపతిరావు, ఏఓ రాధ, ఐకేపీ సీసీలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.


17, 18వ తేదీల్లో గ్రామసభ..

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులను గుర్తించి గ్రామసభలో తెలపనున్నట్లు తహసీల్దార్ సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 17న పింజరమడుగులో, 18న ముచ్చర్ల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలను నిర్వహించనున్నామన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలపాలని కోరారు.

ఇక్కడ వైద్యం చేయబడును..!

సహజంగా ఎక్కడైనా పెద్ద పెద్ద బోర్డులతో ఆస్పత్రి పేరుతో సంబంధిత సేవలు అందుతాయని ప్రదర్శిస్తుంటారు. అలాకాకుండా నగరంలోని ఓ వైద్యుడు వినూత్నంగా ఆలోచించాడు. ఆస్పత్రి ఎదుట ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించకుండానే ఒక వైద్యుడు ఓ రోగిని పరీక్షిస్తున్నట్లు స్కల్ప్చర్స్(ప్రతిమలు) ఏర్పాటు చేశారు. వీటిని చూసిన ప్రతి ఒక్కరూ ఇక్కడ వైద్య సేవలు అందుతాయని ఇట్టే అర్థమయ్యేట్లుగా ఉంది. ఈ శిల్పాలు నెహ్రూనగర్‌లోని సాయిరాం గ్యాస్ట్రో లివర్ ఆస్పత్రి ప్రవేశ ద్వారం వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేయగా.. అంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నారు.

– ఖమ్మం వైద్యవిభాగం



ఆస్పత్రి ఎదుట ఏర్పాటు చేసిన ప్రతిమలు

పీఎస్‌బీతో నేల సారవంతం

రఘునాథపాలెం: రైతులు పాస్ఫరస్ సాల్యూబులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వాడటం ద్వారా నేల సారవంతమై అధిక దిగుబడి లభిస్తుందని ఏఈఓ శిరిణ్మయి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వి.వెంకటాయపాలెం రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీఎస్‌బీ వినియోగంతో వరి, పెసర పంటలకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. క్లస్టర్‌లో ఈ పథకం ద్వారా 35 ఎకరాల్లో వరి అపరాలు పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో పీఎస్‌బీని అందిస్తుండగా, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'పీఎస్ఆర్' సేవలు అభినందనీయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా సంక్షేమ శాఖాధికారి కీసర రాంగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సంక్షేమ శాఖ కార్యాలయంలో జేఎన్‌టీయూ కళాశాలలో బీఫార్మసీ విద్యార్థిని కేసా నవ్యకు ట్రస్ట్ అందించిన రూ.20వేల చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ పరిశపుల్లయ్యతో కలిసి అందించాక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపు మధు, మురళీకృష్ణ, సత్యనారాయణ, పగిడిపల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు, దుప్పట్ల పంపిణీ



పండ్లు, దుప్పట్లు అందిస్తున్న చంద్రమోహన్

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కోశాధికారి కొత్త సత్యనారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా ఖమ్మం ఎన్ఎస్‌పీ క్యాంపులో గల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యాన బుధవారం సుమారు రూ.12వేలు విలువైన పండ్లు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి.సూర్యప్రకాష్‌రావు, ఎం.శ్రీహరి, కేదాసు నరసయ్య, జె.ఉపేందర్‌రెడ్డి, జల్లా వెంకటేశ్వర్లు, తాత రాఘవయ్య, ఖమ్మం లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పి.ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రావు, సుధాకర్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



ఖమ్మంమయూరిసెంటర్: పంపిణీ చేసిన పతంగులతో చిన్నారులు



రఘునాథపాలెం: పాపటపల్లిలో ముగ్గుల పోటీ విజేతకు బహుమతి అందిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంరూరల్/రఘునాథపాలెం/ఖమ్మంమయూరిసెంటర్: సంక్రాంతి పండగను పురస్కరించుకుని వివిధ పార్టీలు, సంఘాలు ఆధ్వర్యాన క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈనేపథ్యాన ఖమ్మం 25వ డివిజన్ కుమ్మరి బజారులో సీపీఎం శాఖ ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించగా.. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగని, పంజాబ్ రైతాంగానికి మద్దతుగా మనందరం కలిసి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, నాయకులు వంజాకుల లక్ష్మీనారాయణ, జబ్బార్, యాదగిరి, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, పుల్లారావు, బేగం, శ్రీనివాసరావు, ఐద్వావన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఫరీదా బేగం, అజిత శాఖ సభ్యులు కృష్ణారావు, శ్రీలత, శ్రీను, పద్మ, రామారావు, అడ్వకేట్ రామలక్ష్మి, చల్ల భాగ్యశ్రీ పాల్గొన్నారు. అలాగే ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి, కామంచికల్, మద్దులపల్లి గ్రామాల్లో డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కబడ్డీ, షటిల్ పోటీలను ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకులు క్రీడలను ప్రోత్సహించి యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, టి.కమలమ్మ, టి.సీతమ్మ, ఉష, రాజేశ్వరి, పి.సుమతి, హనుమంతు, వెంకన్న, పి.నాగేశ్వరరావు, టి.విజయలక్ష్మి, వీరమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు. అంతేకాక రఘునాథపాలెం మండలం పాపటపల్లిలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కూరాకుల గోపి, మాజీ సర్పంచ్ దుంపటి నగేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం చిమ్మపుడిలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన నిర్వహించిన వాలీబాల్ పోటీలను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు షేక్.బషీరుద్దీన్, టి.ప్రవీణ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జానేబోయిన పాపయ్య, నాయకులు పోద్దటూరి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, గోవర్ధన్, స్రవంత్‌ఖన్నా, గణేష్,వీరబాబు, వినోద్, నఫీర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని నరసింహస్వామి గుట్ట వద్ద సీపీఐ ఆధ్వర్యాన గాలిపటాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సలాం, నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, జ్వాలా నర్సింహారావు, రమణ, వెంకటేశ్వర్లు, ఉపేందర్, దుర్గ, శోభ, రాణి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలు కాపాడుకోవడం అభినందనీయం

రఘునాథపాలెం: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు సంప్రదాయాలను కాపాడుకునేలా ముగ్గులు పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆదిలాబాద్ జిల్లా కోర్టు సివిల్ జడ్జి, జీకే బంజర నివాసి భూక్యా హుస్సేన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జీకే బంజర గ్రామంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు ఆధ్వర్యాన నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ బానోత్ శ్రీను, గ్రామ బోడ శ్రీను, మాలోత్ వీరన్న, కృష్ణ, బావసింగ్, డేవిడ్ రాజ్, మల్లయ్య, పిన్ని భద్రయ్య, బానోత్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



జీకే బంజరలో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందిస్తున్న జడ్జి హుస్సేన్, తదితరులు

మార్కెట్‌లో దళారీ వ్యవస్థను అరికట్టాలి

తిరుమలాయపాలెం: మార్కెట్‌లో దళారీ వ్యవస్థను అరికట్టి రైతాంగానికి మద్దతు ధర కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కాకరవాయిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా బోనస్ పేరుతో రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. మిర్చి, పత్తికి గిట్టుబాటు ధర కల్పించకుండా రైతుల పాలిటశాపంగా ప్రభుత్వం మారిందని, కమీషన్ల పేరుతో రైతుల దగ్గర దళారులు దోసుకుంటున్నారని అన్నారు. రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి, మండల కార్యదర్శి గౌరాపాటి రమేష్, జిల్లా నాయకుడు విప్లవకుమార్, ఐ.వెంకన్న, గౌరాపాటి వీరస్వామి, గడ్డం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, అచ్చా ఉప్పలయ్య, విజయ్, బ్రహ్మచారి, పట్టాభి, షబ్బీర్, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మధు

పశువైద్యశాలకు సుస్తీ..!

చింతగుర్తిలో అందని పశువైద్యం

- రోజుల తరబడి డాక్టర్ గైర్హాజరు
- తెలిసీతెలియని వైద్యం చేస్తున్న ఇతర వైద్యులు
- ఇబ్బంది పడుతున్న పశు యజమానులు

రఘునాథపాలెం: మండలంలోని చింతగుర్తిలో గల పశువుల ఆస్పత్రి పేరుకే అన్నట్లుగా మారిందని పరిసరప్రాంత రైతులు వాపోతున్నారు. మూగజీవాల బాధలను దృష్టిలో ఉంచుకుని అత్యధిక పశువులు ఉన్న ప్రాంతాల్లో గతంలో ప్రభుత్వాలు మండలస్థాయిలో మండల పశువైద్యాధికారి, ఉప ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా చింతగుర్తి ఉపకేంద్రం ద్వారా చింతగుర్తి, గణేశ్వరం, మల్లేపల్లి తదితర పంచాయతీల పరిధిలోనే మూగజీవాలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా డాక్టర్ గైర్హాజరుతో గ్రామస్తులు మండిపడుతున్నారు. చింతగుర్తి పశువైద్యశాలకు సుస్తీ చేసిందని పశుపెంపకందారులు ఎద్దేవా చేస్తున్నారు. మనుషులకు వైద్యం చేయడానికి వైద్యులు ఉన్నట్లే.. పశువులకు వైద్యం చేయడానికి కూడా వైద్యులు అందుబాటులో ఉండాలి కదా అని ప్రశ్నిస్తున్నారు.

మారని వైద్యుడి తీరు..

ఆస్పత్రి పరిధిలో వ్యవసాయ పశువులు, పాడి గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు తదితర మూగజీవాలు వేల సంఖ్యలో ఉన్నాయి. డాక్టర్ ఎప్పుడు ఉంటాడో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో ఆయన తీరుపై ఉన్నతాధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినా అతడిలో మార్పురావడం లేదని మండిపడుతున్నారు. దీంతో ఆస్పత్రి పరిసర గ్రామాల పరిధిలోని మూగజీవాలకు వైద్యం అందక.. అనారోగ్యంతో కొట్టాడుతున్నాయని చెబుతున్నారు.


తెలిసీతెలియని వైద్యంతో..

గత కొద్ది రోజులుగా వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యులతో తమ పశువులకు చికిత్స చేయించుకుంటున్నామని పశుయజమానులు చెబుతున్నారు. దీంతో అటు జబ్బు నయం కాక.. ఇటు డబ్బులు వృథా అవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్ అందుబాటులో ఉండేలా అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మరో కొత్త డాక్టర్‌ను నియమించి వైద్యం అందించేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు, పశు పెంపకందారులు కోరుతున్నారు.



చింతగుర్తిలోని పశు ఆరోగ్య ఉపకేంద్రం

సమస్య తీర్చాలి..



గ్రామంలో పశు వైద్యుడుల గత నెల రోజులకు పైగా రావడం లేదు. దీంతో సమీపంలోని ఇతర వైద్యులను సంప్రదిస్తున్నారు. ఎప్పుడో ఆరకొరగా వచ్చినప్పుడైనా సదరు వైద్యుడు వైద్యం అందించడం లేదు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకుని సమస్య తీర్చాలి.

– తమ్మినన్ని నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్

చర్యలు తీసుకుంటాం..

చింతగుర్తిలో పశువైద్యం సమస్యగా ఉందని నా దృష్టికి రాలేదు. విచారణ చేసి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా గ్రామాల పరిధిలో మూగజీవాలకు వైద్యం అందించేలా తక్షణం చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ వెంకటనారాయణ, జిల్లా పశువైద్యాధికారి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్.ఉపేందర్ - 99591 24151
పాలేరు ఎం.రామకృష్ణ - 85220 39990
వైరా ఐ.రాందాస్ - 98898 81843
మధిర వీరబాబు - 98498 64638
సత్తుపల్లి జి.బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్.శేషయ్య - 99121 99148
జి.నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957